

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 3 డిసెంబరు 2024


# కోకాకోలా బెవరేజెస్‌కి మైలురాయిగా నిలుస్తుంది : రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి




మిగతా 4లో


## ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

- వర్చువల్ విధానంలో పారా మెడికల్ , నర్సింగ్ స్కూల్ , ట్రాన్స్ జెండర క్లినిక్ ప్రారంభోత్సవం -




మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభ. - పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ మెడికల్ ప్రిన్సిపల్స్ రవీందర్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి


మిగతా 8లో


## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌ల అమలుకు బీసీ డెడికేషన్ కమిటీ ఏర్పాటు




మిగతా 8లో

# రాజీవ్ రహదారిపై జీవన ఉపాధి

**- రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులకు అడ్డా - పండ్లు మొక్కజొన్న కంకులను విక్రయిస్తూ వారి బతుకు దెరువు**

**- రోజుకు సగటున 500 రూ. వరకు సంపాదన**

కుకునూరు పల్లి, మేజర్ న్యూస్: రాజీవ్ రహదారిపై పలు గ్రామాల రైతులకు ఉపాధి మార్గంగా మారింది. కుకునూరు పల్లి మండల పరిధిలోని రామచంద్రపురం శివారులోని రోడ్డుకు ఇరువైపులా మొక్కజొన్న జామకాయలు ఇతరత్రా పండ్లను విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. సీజన్ పండ్లను విక్రయాలు రాజీవ్ రహదారి వెంట జోరుగా విక్రయాలు కొనసాగిస్తున్నారు. మంచిర్యాల నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న రోడ్డు మార్గంలో కుకునూరు పల్లి నుండి ములుగు ఒంటిమామిడి వరకు రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని కవర్లు కప్పుకొని ఎంతోమంది విక్రయిస్తూ కనిపిస్తుంటారు. కుకునూరు పల్లి మండల పలు గ్రామాల నుండి రైతులు ఇక్కడికి వచ్చి ఉపాధి పొందుతున్నారు. దాదాపు 90 కుటుంబాలు వరకు చిరు వ్యాపారాలు చేస్తూ బతుకుతున్నారు. ఒక్కొక్కరు ప్రతి రోజున 500రూ. వరకు సంపాదిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ప్రమాదం అని తెలిసిన పొట్ట తిప్పలకు తప్పడం లేదు. రోడ్డుపై వేగంగా వెళ్లే వాహనాల నుండి వచ్చి పొగ దుమ్ము ధూళితో సాహసం చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. బక్కని స్వామి కుకునూర్ పల్లి ,మక్కా బుట్టలు,



జామకాయలు ఇతర పండ్లు విక్రయిస్తూ రెండేళ్లుగా ఇదే పని చేస్తున్నాం. వ్యవసాయం చేద్దామంటే నీటి కొరత ఉన్నందున ఇదే మా బతుకు.

## పేదల విద్యాభివృద్ధికి కృషి చేయడం ప్రశంసనీయం : ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ

**పేదల విద్యాభివృద్ధికి కృషి చేయడం ప్రశంసనీయం : ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ**

కొండపాక మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పేద విద్యార్థులను భవిష్యత్తు పోటీ పరీక్షలకు సంసిద్ధులను చేయాలనుకోవడం అందుకు అయ్యే వ్యయప్రయాసలను స్వచ్ఛందంగా భరిస్తూ ముందుకు రావడం ప్రశంసనీయమని కొండపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ అన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ వ్యవస్థాపకుడు కోణం శ్రీకాంత్ మిత్ర బృందం చేస్తున్న విద్యాదానం అభినందనీయమన్నారు. ఆ సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలు పోటీ పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందించడం వారి నిస్వార్థ సేవలకు తార్కాణం అని పేర్కొన్నారు. దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ మాజీ అధ్యక్షుడు, పాత్రికేయుడు వడ్లకొండ శ్రీనివాస్ తో కలిసి స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 6,7,8 తరగతుల విద్యార్థులకు పాథ్ ఫైండర్ స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఫిబ్రవరిలో నిర్వహించే



జిల్లా స్థాయి పాథ్ ఫైండర్ పరీక్షకు సంసిద్ధులు కావాలని విద్యార్థులకు సూచించారు. అందుకు ఉపయోగపడే పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ ఆర్గనైజర్ పంజ రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి నీటి సరఫరా అయ్యేవిధంగా కృషి చేస్తాం

**- ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నందా కిషోర్**

రేగోడు సూర్య– మేజర్ న్యూస్: గ్రామాల్లో ప్రతి ఒక్కరికి మిషన్ భగీరథ నీళు సరఫరా అయ్యే విధంగా కృషి చేస్తామని ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నందా కిషోర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రేగోడు లో పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, మాజీ ఎంపిటిసి అనిత రామా గౌడ్, మాజీ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్, గ్రామస్తులతో కలిసి గ్రామంలో పర్యటించి నీటి సరఫరా అందరికీ జరుగుతుందా లేదా అని పరిశీలించారు. బిసి కాలనీలో నీటి సరఫరా సక్రమంగా అవడం లేదని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. త్వరితగతిన నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు నల్లాలకు ట్యాపులు బిగించుకోవాలని సూచించారు. నీటి సరఫరా అయ్యే సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తే చర్యలు తప్పవని వారి నల్ల కనెక్షన్లను తొలగించడం



జరుగుతుందని ఏఈ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరుణ్, వాటర్ మ్యాన్ నసీం నాయకులు రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బూతుల పండితుడు సంపత్ రాజు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ స్కూల్లో బూతుల పండితులు సంపత్ రాజు గత కొన్ని రోజులు గా స్కూల్ విద్యార్థులపై బూతుల దండకం చదువుతున్నాడు స్కూల్ కి వచ్చే పిల్లలకి విద్యాబుద్ధులు చెప్పి క్రమశిక్షణ నేర్పాల్సిన పండితుడు సంపత్ రాజు పిల్లల పై బూతులు తిడుతూ మానవత్వం మరిచిపోయి పిల్లలను కొడుతూ వీరంగం చేస్తున్నాడు పిల్లలు స్కూల్ కి రావాలంటే భయానికి గురవుతున్నారు ఇంతకుముందు చాలాసార్లు ఇలానే ప్రవర్తించాడు పై అధికారులకు స్కూల్ హెచ్ఎం సహా ఉద్యోగులు ఫిర్యాదు చేశారు కానీ తన బుద్ధి మార్చుకోలేక పోతున్న సంపత్ రాజు ఇటీవల స్కూల్ విద్యార్థి పై ఇష్టం వచ్చినట్టు విద్యార్థి చెవులు పట్టి కొట్టి కిందపడేసి కొట్టాడు దాంతో విద్యార్థి భయానికి గురై క్లాస్ లోనే మలవిసర్జన చేసుకున్నాడు పిల్లాడు తన తండ్రికి చెప్పడంతో స్కూల్ కి తండ్రి వచ్చేసరికి సంపత్ రాజు పరారీ అయ్యాడు సహా ఉద్యోగులు ఎంత చెప్పినా వినకుండా వారిపై కూడా బూతుల దండకం ఎత్తుకున్నాడు. సహా ఉద్యోగి పట్ల గౌరవ మర్యాదలు లేకుండా ఇష్టం వచ్చినట్టు తిట్టాడు ఇది గమనించిన హెచ్ఎం తోటి ఉద్యోగులు పై అధికారికి ఫిర్యాదు చేశారు అధికారి వచ్చేసరికి స్కూల్ నుండి మాయమయ్యారు తోటి ఉద్యోగులు సంపత్ రాజు పట్ల భయానికి గురవుతున్నారు సంపత్ రాజు పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి సత్యనారాయణ కు తెలియజేశారు.

## హక్కుల సహాయ కార్యదర్శిగా ముక్కెర సంపత్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : మానవ హక్కుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శిగా కవి, రచయిత ముక్కెర సంపత్ నియామకమయ్యారు. సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరం తిరుపతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేస్తూ, సమాజంలో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనను అరికట్టుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోగా, హుస్నాబాద్ కు చెందిన ప్రముఖ కవి, రచయిత, ఉద్యమకారుడు ముక్కెర సంపత్ కుమార్ ను ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించారు. తన ఎంపిక సహకరించిన జిల్లా పూర్వ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, ప్రస్తుత అధ్యక్షులు సుధాకర్ రెడ్డి లకు సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాదయాత్రగా వెళ్లిన శివ స్వాములకు ఆర్థిక సాయం -మాజీ ఎంపిటిసి అనిత రామ గౌడ్



రేగోడు సూర్య మేజర్ న్యూస్:41 రోజులు నిష్టతో మాల ధారణ చేసి పాదయాత్రగా సోమవారం రేగోడు నుండి శ్రీశైలానికి వెళ్లిన శివ స్వాములకు దారి ఖర్చుల కోసం మాజీ ఎంపీటీసీ అనిత రామ గౌడ్ ఐదు వేల రూపాయలను శివ స్వాములకు అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాచోటి శివశంకర్, శివకుమార్, శివ స్వామి పరశురాం గౌడ్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, మాజీ ఎంపీటీసీ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుల్జా రామ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, కర్ణకోటి రాములు,అంజి రెడ్డి, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల సమావేశాన్ని జయప్రదం చేయాలి -మండల ఇంచార్జ్ జంగపల్లి రాజు



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ బీ మండల కేంద్రంలో ఈనెల 4న జరిగే ఎమ్మార్పీఎస్ మండల సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల ఇన్చార్జ్ జంగపల్లి రాజు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక విషయంమై ఇట్టి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంచ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి మాదిగ, యాదగిరి మాదిగ, జంగపల్లి యాదగిరి,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వేలం పాటలు

కొమురవెల్లి మేజర్ న్యూస్ : ఈనెల 4న సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామ పంచాయతీలో వివిధ అంశాలకు సంబంధించిన బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ ఆదివారం నాడు తెలిపారు. ఈ వేలం పాటలు గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనాల పార్కింగ్, అంగడి బజార్, సులబ్ కాంప్లెక్స్ నిర్వహణకు సంబంధించి వేలం పాటలు నిర్వహించనున్నారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా పార్కింగ్కు 50,000, అంగడి బజార్ కు 30,000 వేలు, సులబ్ కాంప్లెక్స్ కు 30,000 రూపాయలు గ్రామపంచాయతీకి డిపాజిట్ చేయాలి. వేలం దక్కించుకున్న వారు, పాడిన పాటలో 50 శాతం అమౌంట్ 3రోజుల్లో చెల్లించాలని, మిగతా రూపాయలు 9 కిస్థిల రూపంలో చెల్లించాలని కోరారు. అలాగే అగ్రిమెంట్ బాండ్ రాసి ఇచ్చి గ్రామ పంచాయతీ యొక్క నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలి.ఆసక్తి గల



ఇతర గ్రామపంచాయతీకి చెందిన వారు అట్టి గ్రామపంచాయతీ నుండి సాల్వెన్సీ సర్టిఫికెట్ తీసుకొచ్చి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టులో విజేతలుగా కావేరి, రుక్షిత



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: మండల స్థాయి గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా కావేరి, రుక్షిత లు ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్నారని చింతమడక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త రాజిరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని చింతమడక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్త రాజిరెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం బి భాగంలో జి కావేరి, సిహెచ్ రుక్షిత ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారని అన్నారు. అదేవిధంగా తెలుగు మీడియం విభాగం నుండి జే సంజన, వెంకటేష్, అభిలాష్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. చింతమడక విద్యార్థులు మండల స్థాయి విజేతలుగా నిలిచినందుకు విద్యార్థులను గణిత ఉపాధ్యాయులు డి రాజు, ఎస్ రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు జి బాలరాజ్, ఎండి అజీజ్, రాందాస్, సత్తయ్య, శ్రీహరి, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, ఎం రాజు, ఎం మనీషా, వెంకట స్వామి, కృష్ణవేణి విజేతలను అభినందించారు.

# ప్రజా పాలనపై కళాజాత ప్రదర్శన

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించ డానికి గ్రామ గ్రామాన కళాజాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కళాజాత బృందం సభ్యుడు సిద్ధులు తెలిపారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం తోపాటు. వరిగుంతం. అప్పాజీపల్లి. రంగంపేట పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కళాజాత ప్రదర్శన ద్వారా వెల్లడించారు నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజా పాలనలో భాగంగా కళాజాత ప్రదర్శన నిర్వహించబడుతున్నట్లు వెల్లడించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రెండు లక్షల రుణమాఫీ గృహజ్యోతి ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు


కళాజాత బృందం ఎల్లా సిద్ధులు, కారంగుల మాధవి, శివల్ల కృష్ణ, సందుల శేఖర్, నర్సయ్య, టెక్ మాల్ విజయలక్ష్మి, రామారావు, బండారు నర్సయ్య, బిట్ల ఎల్లయ్య, జింక దేవాస్, తదితరులు పాల్గొన్నారు


# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి



మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి గణిత పరీక్ష పోటీని మద్దూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈ పరీక్ష పోటీల్లో మద్దూర్ పాఠశాలకు చెందిన తస్మియా మొదటి బహుమతి లద్నూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన దివ్య ద్వితీయ బహుమతి కేజీబీవీ పాఠశాల కు చెందిన కావ్య తృతీయ బహుమతులు గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతో దోహదపడుతుంది :మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్

కొండపాక మేజర్ న్యూస్ : సీఎంఆర్ ఎఫ్ నిరుపేదలకు ఎంతో దోహదపడుతుందని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని గ్రామానికి చెందిన పుట్ట మల్లేశం యాదవ్ లబ్ధిదారుడికి 37 వేల 500 రూపాయల చెక్కును అందజేశారు మధ్యతరగతి కుటుంబాల వారు అనారోగ్యంతో బాధపడిన వారికి ఆర్థిక పరిస్థితి బాగాలేని వారికి ఈ పథకం ఆపద్బాంధవులారా ఉపయోగపడుతుందని అన్నారు ఈ అవకాశాన్ని నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు నిరుపేద కుటుంబానికి ఆపదలో ఆదుకొని ఆరోగ్యకరమైన ఆర్థికంగా లబ్ధి చేయకూడదు అని అన్నారు.






# ప్రజావాణికి 74 దరఖాస్తులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ సోమవారం రోజున అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు....ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. ఎంతో నమ్మకం తో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారని అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించినపుడే వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబందిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 74 దరఖాస్తులు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమం లో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో అవగాహన కార్యక్రమం



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలింగ్ బూతుల ముసాయిదను తయారు చేయాలని ఎంపీడీవో మహబూబా ఆలీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ముసాయిదా జాబితాను తయారు చేయాలని అలాగే సీఎం కప్ ఈనెల 7 ,8 వ తేదీల్లో గ్రామస్థాయిలో నిర్వహించి ఈనెల మండల స్థాయిలో 10,11,12 తేదీలలో మండల స్థాయి-లో వివిధ రకాల ఆటలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, ఏపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బి,ఆర్,ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని జాలపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి ఇస్తారి ముదిరాజ్, పోతిరెడ్డి విజయ్ ముదిరాజ్, పోతిరెడ్డి రాజేందర్ ముదిరాజ్, కనకుంట్ల అభిషేక్ ముదిరాజ్, కనకుంట్ల వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బందారం సాగర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, లింగాల లతా సాగర్, నాయకులు యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి ట్రాన్స్ క్లినిక్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం

## ● సంగారెడ్డి ఆసుపత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ఏర్పాటు.: జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ట్రాన్స్ జెండర్ ల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం మైత్రి ట్రాన్స్ క్లినిక్లు ఏర్పాటు చేయడం అర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా సోమవారం ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి వం-్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ కాలేజీలు, ట్రాన్స్ జెండర్ క్లినిక్ లు ప్రారంభించిన సందర్భంగా సంగారెడ్డి మెడికల్ కళాశాల నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ (ట్రాన్స్ జెండర్ క్లినిక్ ) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్ క్లినిక్ పేరుతో ట్రాన్స్ జెండర్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. ట్రాంజెండర్స్ కు వైద్య సేవలు ఎప్పటికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు . ప్రతి గురువారం ఓపి సేవలు వారికి అందుబాటులో ఉంటాయని, ఓ పి విభాగంలో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక కౌన్సిలర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నర్సింగ్ సేవలు ను గూర్చి ప్రస్తావిస్తూ వైద్య విభాగంలో నర్సింగ్ సేవలు చాలా ముఖ్యమైనవని అన్నారు . కేరళ,ఇతర రాష్ట్రాల నుండి వచ్చి తెలంగాణలో నర్సింగ్ కోర్సులు అభ్యసించే వారు చాలామంది ఉన్నారు ఆపరేషన్ జరిగినప్పుడు డాక్టర్ కు సహాయకునిగా సేవలు అందిస్తారని , ఆపరేషన్ జరిగిన తర్వాత పేషెంట్ త్వరగా కోలుకోవాలనే విధంగా నర్సింగ్ సేవలు అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య అధికారి గాయత్రి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుధా మాధురి ,జిల్లా సంక్షేమ అధికారి



వసంతకుమారి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్, ట్రాన్స్ జెండర్ లవ్లీ టీం, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మల్టీ జోన్-1 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఐజిపి) చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ కమిషనర్ అనురాధ సోమవారం రోజున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పరివేక్షించారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి సిపి దిశా నిర్దేశం చేశారు. ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఏసీపి సతీష్, సిద్దిపేట ఏసిపి మధు, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిద్దిపేట రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను వీఐపీ వచ్చే రూట్ కాన్వాయ్ తదితర ప్రదేశాలను కోకాకోలా బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పరిసర ప్రాంతాలను పరిశీలించి పటిష్టమైన బందోబస్తు గురించి అధికారులకు తగు సూచనలు సలహాలు చేయడం జరిగింది. డీసీపీ అడిషనల్ డీసీపీలు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, సిఐలు/ ఎస్ఐలు, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు మహిళా హెడ్ కానిస్టేబుళ్లు, మహిళ ఏఎస్ఐలు, హెూంగార్డులు, మహిళా హెూంగార్డులు, ఏఆర్ ఫోర్స్ ఆర్ఐలు/ఆర్ఎస్ఐలు స్పెషల్ పార్టీలు, డాగ్స్ స్క్వాడ్స్, బీడీ టీమ్స్, రోప్ పార్టీలతో రెండు సెక్టార్లుగా మొత్తం 330 మంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు. ఆల్మండ్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో మరియు హెలిప్యాడ్ వద్ద పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.బందోబస్తులో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సిద్దిపేట ఏసీపీ మధు, టాస్కోర్స్ ఏసీపీ రవీందర్, సీసీయస్ ఏసీపీ యాదగిరి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, కమలాకర్, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, తొగుట సిఐ లతీఫ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నారాయణఖేడ్ లో సోమవారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న సందర్భంగా ఇంత చక్కటి పరిపాలనను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు, ఈ ప్రజా పాలన ప్రతి ఒక్కరి కి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు విద్య వైద్యం మరియు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం, మరియు ఆసుపత్రిలో ఎలాంటి డ్రగ్ మరియు మాత్రలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు ఒకవేళ లేకపోతే కూడా నా దృష్టికి తీసుకురావాలని తీసుకొస్తే నేను మా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కావాలంటే ఆసుపత్రి కోసం స్పెషల్ ఫండ్ ను కూడా ముఖ్యమంత్రి దగ్గర నుండి తీసుకురావడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు ఆసుపత్రికి వచ్చే రోగులను కూడా మర్యాదపూర్వకంగా వారిని మాట్లాడి వారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు మరియు స్టాఫ్ నర్స్, మరియు ఆస్పత్రి సిబ్బంది లకు ప్రభుత్వం తరఫున వారికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట హాస్పిటల్స్ సూపర్ ఇండెంట్, మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్ వివేకానంద మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ శంకర్ ముదిరాజ్,నరేష్ యాదవ్ మరియు ఆసుపత్రిలోని వైద్యుల బృందం మరియు ఆస్పత్రి సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన నరసింహులు




కొండపాక మేజర్ న్యూస్ : పూణేలో జరిగిన 27వ జాతీయ మహా కరాటే పోటీలలో మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన నరసింహులు అందులో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు తన చిన్న తనం నుండి గ్రామంలో కరాటే ఇతరులకు నేర్పించుకుంటూ ఒకే నవ మార్చల్ ట్రస్ట్ శిక్షణ తో తాను ఎంతో మందికి కరాటే శిక్షణ అందించారు %బఱ% నవంబర్ 28 వ తేదీ నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు జరిగిన కరాటే ఛాంపియన్షిప్ లో విజయం సాధించగా అతనిని గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ అభినందించారు

## ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పరిధిలోని ములుగు మండలం బండ్ల తిమ్మాపూర్ కోకా కోల కంపెనీ ప్రారంభోత్సవానికి సోమవారం రోజున వచ్చిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద పోలీస్ కమిషనర్ అనురాధ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలను అందజేశారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్

### రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి గారి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు .జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని పలువురు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని సోమవారం పలు కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపిటిసి ముజామిల్ అబ్బు పటేల్, మల్గొండ, సర్దార్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కోకాకోలా బెవరేజెస్‌కి మైలురాయిగా నిలుస్తుంది

# రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

● ఉద్యోగ సన్నద్ధతలో శిక్షణ నివ్వనుంది ● స్థిరమైన వృద్ధికి హెచ్ సిసిబి దోహద పడుతుంది ● నీటి నిర్వహణ,వ్యర్థాల నిర్వహణలో నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది ● బెంచ్ మార్క్ గా నిలుపుతుంది ● తెలంగాణ పట్ల నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది

*: పర్యావరణ అనుకూల పారిశ్రామికాభివృద్ధికి గొప్ప ఉదాహరణ మంత్రి కొండా సురేఖ*

## సమ్మిళిత వృద్ధికి కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుంది

**: రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్సిసిబి) యొక్క అత్యాధునిక గ్రీన్ఫీల్డ్ ఫ్యాక్టరీని జిల్లా పరిధిలోని బండ తిమ్మాపూర్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ , ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, మరియు అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మాత్యులు కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, హెచ్సిసిబి సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్తో పాటు మరియు కంపెనీకి చెందిన ఇతర సీనియర్ నాయకులు సహా ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు. మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడి లో భాగమైన 49 ఎకరాల ఫ్యాక్టరీ. దీంతో తెలంగాణలో మొత్తం 3, 798 కోట్ల రూపాయలు ( యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టడంతో పాటుగా 1000 మందికి ఉపాధి అవకాశాలను హెచ్సిసిబి కల్పించింది. భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్సిసిబి) కి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి, 49 ఎకరాల్లో నిర్మించబడిన ఈ కర్మాగారం మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడిని కలిగి ఉంది, ఇందులో రూ. 1,409 కోట్లు (యుఎస్ 170 మిలియన్ డాలర్లు) ప్రస్తుత దేశం కోసం ఇప్పటికే ఉపయోగించబడింది. ఈ సదుపాయం 7 అధునాతన ఉత్పత్తి మార్గాలను నిర్వహిస్తుంది . 410 మంది వ్యక్తులకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధిని కల్పించడానికి సిద్ధంగా ఉంది. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్లో ఇప్పటికే ఉన్న కర్మాగారానికి అనుబంధంగా తెలంగాణలో హెచ్సిసిబి కి ఇది రెండవ ఫ్యాక్టరీ. ఈ రెండూ కలిసి , రూ. 3,798 కోట్ల (యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు ) సంయుక్త పెట్టుబడితో మరియు 1,000 మందికి పైగా వ్యక్తులకు ఉపాధితో తెలంగాణలో హెచ్సిసిబి యొక్క గణనీయమైన మరియు పెరుగుతున్న ఉనికిని నొక్కిచెబుతున్నాయి. హెచ్సిసిబి రాష్ట్రంలో దాదాపు 1,80,000 మంది రిటైలర్ల యొక్క బలమైన నెట్వర్క్ను కలిగి ఉంది, ఆర్థిక వృద్ధికి కీలకమైన డ్రైవర్గా దాని పాత్రను మరింత పటిష్టం చేస్తుంది.బండ తిమ్మాపూర్లోని కొత్త ఫ్యాక్టరీ అధునాతన సాంకేతికతలు మరియు పర్యావరణ స్పృహతో కూడిన పద్ధతులను ఏకీకృతం చేయడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించే ఆటోమేటెడ్ సిస్టమ్ల నుండి పునరుత్పాదక శక్తి కార్యక్రమాల వరకు, ఇది దాని పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రాధాన్యతనిస్తుంది. పర్యావరణ అనుకూలమైన శీతలీకరణ వ్యవస్థలు, నీటి పునర్వినియోగ పద్ధతులు మరియు క్లీనర్ ఎనర్జీ సొల్యూషన్లతో సహా అదనపు చర్యలు, బాధ్యతాయుతంగా నిర్వహించడంలో హెచ్సిసిబి యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కర్మాగారం వ్యాపార వృద్ధిని సంఘం మరియు పర్యావరణ శ్రేయస్సుతో సమలేఖనం చేయడానికి హెచ్సిసిబి యొక్క ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, ఇది ప్రాంతం యొక్క పురోగతికి సానుకూలంగా దోహదపడుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “బండ తిమ్మాపూర్లో హెచ్సిసిబి పెట్టుబడులు, ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు ఆకర్షణ శక్తిగా వెలుగొందుతున్న తెలంగాణ ఖ్యాతిని నొక్కి చెబుతుందన్నారు. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమగ్ర విధానం అనుసరిస్తున్న హెచ్సిసిబిని అభినందిస్తున్నామనీ అన్నారు. ఉద్యోగాలను తెస్తుంది, కమ్యూనిటీలను ఉద్ధరిస్తుంది మరియు ఈ ప్రాంతం అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది” అని అన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ “బండ తిమ్మాపూర్లో హెచ్సిసిబి పెట్టుబడులు పారిశ్రామిక వృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ కలిసి ఎలా సాగుతాయి అనేదానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తాయన్నారు. ఈ అత్యాధునిక గ్రీన్ఫీల్డ్ ఫ్యాక్టరీ తెలంగాణ పారిశ్రామిక ప్రకృతి దృశ్యానికి ప్రధాన జోడింపుగా నిలుస్తుందనీ ఈ ప్రాంతం కోసం పర్యావరణ అనుకూల వృద్ధికి సంపదకు తోడ్పడనుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, “బండ తిమ్మాపూర్లోని హెచ్సిసిబి గ్రీన్ఫీల్డ్ సదుపాయం పారిశ్రామిక పురోగతి మరియు సమాజ అభివృద్ధికి మధ్య ఉన్న సమన్వయానికి ఉదాహరణగా నిలుస్తుందన్నారు.నైపుణ్యం కలిగిన ఉపాధిని సృష్టించడం మరియు యువత, మహిళలు మరియు గ్రామీణ వర్గాలకు సాధికారత కల్పించే కార్యక్రమాలతో ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పెట్టుబడి పర్యావరణ అనుకూల మరియు సమ్మిళిత వృద్ధికి కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందన్నారు.



మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ “పర్యావరణ అనుకూల పారిశ్రామిక వృద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధనం మరియు నీటి పునర్వినియోగం వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో పర్యావరణ బాధ్యత కలిగిన తయారీకి ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుందనీ అన్నారు. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ పెట్టుబడుల గురించి మాట్లాడుతూ, “హెచ్సిసిబి వృద్ధి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు మరియు తెలంగాణ పట్ల నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఈ అత్యాధునిక ఫ్యాక్టరీ అధునాతన తయారీ, పర్యావరణ అనుకూల సాంకేతికతను మిళితం చేసిందన్నారు. పరిశ్రమలో ఒక బెంచ్మార్క్గా నిలువుతుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి మరియు పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ట్యాపింగ్ పాయింట్ కనెక్షన్, మిషన్ భగీరథ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపరితల నీటి పైప్లైన్ను పూర్తి చేయటం మరియు మా ఫ్యాక్టరీ కార్యకలాపాలకు విద్యుత్ లభ్యత కోసం త్వరిత అనుమతిని అందించడం చేశారన్నారు. అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, ఈ నూతన గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీ లో ఉత్పత్తిని ప్రారంభించటానికి అవి తోడ్పడ్డాయని అన్నారు. తెలంగాణలో అనేక రకాల సామాజిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పరివర్తనాత్మక మార్పును హెచ్సిసిబి కొనసాగిస్తుందన్నారు.ఈ ప్రాంతానికి శాశ్వతమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలను సృష్టిస్తుందన్నారు. సంస్థ యొక్క కార్యక్రమాలు 1,73,000 మంది లబ్ధిదారులపై ప్రభావం చూపాయనీ,వీటిలో యువతకు సేల్స్ మరియు మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం , డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించటం వంటివి ఉన్నాయన్నారు.హెచ్సిసిబి పలు పాఠశాలల్లో వాటర్ ఏటిఎం లు మరియు స్మార్ట్బోర్డ్లను ఏర్పాటు చేయడంతో స్వచ్ఛమైన నీరు మరియు విద్యకు అవకాశాలను మెరుగుపరిచిందన్నారు. అదనంగా, పర్యావరణ అనుకూల వ్యవసాయం, పారిశుద్ధ్యం మరియు ఆరోగ్యంలో సంస్థ యొక్క ప్రయత్నాలు వేలాది స్థానిక కుటుంబాలకు గణనీయంగా ప్రయోజనం చేకూర్చాయన్నారు. హెచ్సిసిబి వ్యూహాత్మక భాగస్వామ్యాలను సైతం ఏర్పాటు చేసింది. వీటిలో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) భాగస్వామ్యం తో క్యాంపస్ టు కార్పొరేట్ ప్రోగ్రామ్ కింద 10,000 మంది కళాశాల విద్యార్థులకు ఉద్యోగ సన్నద్ధతలో శిక్షణ ఇవ్వనుందన్నారు. వీరిలో , గ్రామీణ ప్రాంతాల నుంచి 70% కు పైగా ఉండనున్నారనీ అలాగే తెలంగాణ ప్రభుత్వంతో ఎమ్ఒయు కుదుర్చుకుని నీటి నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ మరియు నైపుణ్యాన్ని పెంపొందించడంలో దీర్ఘకాలిక కార్యక్రమాలు సైతం హెచ్సిసిబి నిర్వహిస్తుందని తెలిపారు.ఈ సమగ్ర ప్రయత్నాల ద్వారా, తెలంగాణ అంతటా ఉన్న కమ్యూనిటీలకు శాశ్వత సానుకూల ప్రభావాన్ని నిర్ధారిస్తూ, ఈ ప్రాంతం యొక్క స్థిరమైన వృద్ధికి హెచ్సిసిబి దోహదపడుతోందన్నారు.

## క్రికెట్ పోటీల్లో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కు మూడో స్థానం




జిన్నారం మేజర్ న్యూస్:గత నాలుగు రోజులుగా మోహినాబాదులో కొనసాగుతున్న ఇంటర్ స్కూల్ గురుకుల పోటీల్లో బొల్లారం మున్సిపల్ జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14 విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థుల జట్టు మూడో స్థానంలో నిలిచి మెడల్స్ సాధించారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులు 9వ తరగతి మోహిత్ దాస్, సుశాంత్, సాయి చరణ్, నవదీప్, ఈశ్వర్, లిష్విక్, అవినాష్ , రిజ్వాన్, ధనుష్, గ్రీష్మంత్ తేజ, గిరీష్ లను పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.సతీష్ కుమార్, కో ఫౌండర్స్ స్మిత భోగరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డి.నాగమణి ప్రత్యేకంగా అభినందించారు.

## గణితం జీవితంలో భాగం : మండల విద్యాధికారి దేశిరెడ్డి



మేజర్ న్యూస్,నంగునూర్: గణితం జీవితంలో ఒక భాగం అని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నంగునూరు లో సోమవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరు ఉన్నత పాఠశాల సముదా(కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ దేశ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం వేగం, ఖచ్చితత్వాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని చెప్పారు. గణితం లో ప్రతిభ కనబరిచిన వారు మిగిలిన విషయాల్లోనూ ప్రతిభ చూపుతారని తెలిపారు. విద్యార్థు లు ప్రతిభా పరీక్షలను రాయడం ద్వారా తమలోని అభ్యసన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ప్రతిభా పరీక్షలో అడుగుతున్న ప్రశ్నల సరళికి అనుగుణంగా విద్యార్థులు పొరపాట్లను సరిదిద్దుకొని మరింత మెరుగైన ఫలితం కోసం కృషి చేయాలని సూచించారు.విద్యార్థులు పెద్ద లక్ష్యం పెట్టుకుని అందుకనుగుణంగా కృషి చేయాలని చెప్పారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, నాగార్జునరెడ్డి, తెలంగాణ గణిత ఫోరం మండల శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ లతో కలిసి గణిత ప్రతిభా పరీక్షా పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, వంశీకృష్ణ, రాజు, అంబిక చిప్ప దత్తాద్రి, యుగంధర్ రావు, ఎండి అహ్మద్, సంగీత తదితరులు పాల్గొన్నారు ఈ ప్రతిభా పరీక్షలో గడ్డం లిఖిత్ రెడ్డి(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు), పిల్లి శ్రీజ(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెట) మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని, బెజుగామ అనుస్మిత(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్ల మల్యాల) ద్వితీయ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా విజేతలకు ధ్రువ పత్రాలను, మెమెంటోలు అందించారు.

## 4న గడ్డపోతారంలో మెడికల్ క్యాంప్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని గడ్డపోతారం,కిష్టయ్య పల్లి, అలీనగర్ గ్రామాల ప్రజలకు ఈనెల 4 వ తేదీన గడ్డపోతారం గ్రామపంచాయతీ ఆవరణలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాంపు కొనసాగుతుందన్నారు.నిపుణులైన వైద్యులు జనరల్ మెడిసిన్ మధుమేహం, కంటి సంరక్షణ, కార్డియాలజీ, పల్మనాలజీ, క్యాన్సర్, మోకాళ్ళ కీళ్ల నొప్పులు వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. పారిశ్రామిక వాడలోని పేద ప్రజలు ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గురుకుల పాఠశాలలో పడకేసిన పారిశుధ్యం



మేజర్ న్యూస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం లోని పలు గురుకుల పాఠశాలలను సందర్శించారు . బిఆర్ఎస్ గురుకులలా బాటలో భాగంగా ప్రజ్ఞాపూర్ సోషల్ వెల్ఫేర్ మైనార్టీ మైనార్టీ వెల్ఫేర్ కేజీబీవీ మర్కుక్ కేజీబీవీ పాఠశాలలను వంటేరు ప్రతాపరెడ్డి సందర్శించారు అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాలు చేసేందుకు లేదా రాజకీయ లబ్ధి పొందేందుకు గురుకులాల బాట పట్టలేదని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో గాని లేదా ఇతరత్రా సమస్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల పరిస్థితి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పాలనలో గురుకుల పాఠశాలల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల సరియైన పౌష్టికాహారం అందకా, అద్దె భవనాల్లో సరైన వసతులు లేక, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్లో రాజీవ్ రహదారి పక్కన అద్దె భవనంలో వర్గల్కు చెందిన ఎస్సీ బాలుర పాఠశాల,కళాశాల కొనసాగుతున్నాయి. ఈ గురుకుల పాఠశాల కిటికీల అద్దాలు పగిలిపోవడంతో రాత్రి సమయంలో దోమలతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల పాఠశాల పక్కనే మురుగునీరు చేరడంతో దోమలు వృద్ధి చెంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల భవనం వెనకాల మురుగునీటి ప్రవాహంతో దుర్గంధం వెదజల్లుతున్నది. ఐదు నుంచి పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన 500 పైగా విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. ఒక్కో తరగతికి రెండు సెక్షన్లుగా విభజించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారు. కానీ, వారికి కావాల్సిన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. గురుకుల పాఠశాల విద్యను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైరయ్యారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలల కాలంలో దాదాపు 48 మంది విద్యార్థులు కాంగ్రెస్ అసమర్ధ విధానాల వలన గురుకుల పాఠశాలలను పట్టించుకోకపోవడం వల్ల ఫుడ్ పాయిజన్ తదితర వలన విద్యార్థులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు దానికి నైతిక బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా పాలన అంటూ పాలనను గాడికి వదిలేసి విద్యార్థులను పట్టిన పొట్టన పెట్టుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు . కనీసం 48 మంది విద్యార్థులు చనిపోయిన ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని వంటేరు ప్రతాపరెడ్డి రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. గడిచిన ఏడాది కాలంలో 38 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగిందని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు దాదాపు



886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రులలో చికిత్స పొందారన్నారు. ఇవన్నీ చూస్తూ ఉంటే రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల మొద్దు నిద్రలో ఉందని వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ అసమర్ధ ముఖ్యమంత్రికి ఇంతమంది విద్యార్థులు చదివి పోతా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల కడుపుకోత కనిపించడం లేదా అని వంటేరు ప్రతాపరెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీకి 28 రెండు సార్లు వెళ్లడానికి ముఖ్యమంత్రి దగ్గర సమయం ఉంది కానీ పేద విద్యార్థులు చనిపోతున్న పేద విద్యార్థులు ఫుడ్ పాయిజంతో ఆసుపత్రులలో అలమటిస్తున్న కూడా ఈ ముఖ్యమంత్రి కి కనీసం బీసీ ఎస్సీ మైనార్టీ గురుకుల పాఠశాలపై కనీసం సమీక్ష నిర్వహించడానికి సమయం లేదని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు విద్యార్థులను పొట్టన పెట్టుకుంటున్న పాపపు పాలన అని వంటేరు ప్రతాపరెడ్డి రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా వారికి సరైన మౌలిక వసతులు కల్పించాలని వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పరిశుభ్రమైన నీటిని అందించాలని అద్దె భవనాలు కాకుండా శాశ్వతంగా చదువుకోవడానికి భవనాలను నిర్మించాలని విద్యార్థులకు స్కాలర్షిప్లను వెంటనే అందించాలని విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించాలని రేవంత్ రెడ్డి సర్కార్ను వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పాడి అవు మృత్యువాత



కోహెడ మేజర్ న్యూస్: పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని కాచాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రాచకొండ లక్మికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం... రోజులాగానే సోమవారం పొలం వద్ద ఆవును కట్టేశాడు. మధ్యాహ్నం వెళ్లి చూడగా ఆవు మృతిచెంది ఉంది. ఆవును పరిశీలించి పాము కాటుతోనే మృతిచెందిందని రైతు గుర్తించినట్లు తెలిపాడు. ఆవు మృతితో సుమారు 80 వేల వరకు నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విలపించాడు.

# గణిత పోటీలలో విద్యార్థుల ప్రతిభ



కోహెడ మేజర్ న్యూస్: కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలను ఎంఈవో పద్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అలాగే ప్రథమ స్థానంలో శనిగరం పాఠశాల విద్యార్థి మనిసృజన్, ద్వితీయ స్థానంలో టి.లతిక, తృతీయ స్థానంలో రక్షిత గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ.మహమూద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఆర్థిక కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఐలయ్య, శ్రీనివాస్రెడ్డి, సురేందర్రెడ్డి, రాజు, ఖరీమోద్దీన్, చంద్రశేఖర్, గీత, మౌనిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో పాఠశాలలను తనిఖీ చేసిన అధికారులు



కోహెడ మేజర్ న్యూస్: అంగన్వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, గురుకుల పాఠశాలను తహాశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో పద్మయ్యలు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజనం, పాఠశాలల రికార్డులను, వసతులను గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పలు పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పై అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు ఎండీ మహమూద్, డాక్టర్ నిమ్రా తరుణమ్, ఆర్ఐ సురేందర్, ఉపాధ్యాయులు ఓదేలు, వేణుగోపాల్రెడ్డి, నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాగుల తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎత్తి మహేష్, తదితరులు ఉన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

## -2కే రన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి,సూర్యన్యూస్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది సమయమవుతున్న దృష్ట్యా ప్రజా పాలన విజయోత్సవాల్లో ఏర్పాటుచేసిన 2కే రన్ పోటీలను సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం వద్ద ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు.అంతకుముందు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో రూ.24 లక్షలతో చేపట్టనున్న డార్మెటరీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి శంకుస్థాపన చేశారు.ఏఎంసీ ఛైర్మన్ పులి క్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,ఏఎంసీ డైరెక్టర్లు మచ్చ కుమార్,పులి సంతోష్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,నాయకులు జెల్లా ప్రభాకర్,శానకొండ శరత్, బైరి సంతోష్,రాసూరి మల్లికార్జున్,డైరెక్టర్లు సాధిక్,ఇస్కిల్ల ఐలయ్య,ఎంఈఓ మాలతి,ఆదర్శ విద్యాలయ బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం యస్ పి ట్రస్ట్ తరఫున ఎంజెబిటి జాయింట్ డైరెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ చేతుల మీదుగ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పూర్వ విద్యార్థులిచ్చే చేయూతను అందిపుచ్చుకుని ఉన్నత స్థితికి ఎదగాలని, పాఠశాలకు గ్రామానికి తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. తాను ఈ పాఠశాలలోనే చదు వుకున్నానని ఆనాటి ఉపాధ్యాయులిచ్చిన చేయూత వల్లనే ఈ స్థితికి చేరానన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ హుస్నాబాద్ బాలుర పాఠశాలలో చదువుకోవడం మీ అదృష్టమని అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మంచి భవిష్యత్ నిర్మించుకుని మీరు మాకిచ్చే గౌరవమన్నారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు మంచి సహకారమందిస్తున్నారని దాని వల్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి




శివయ్య, దొడ్డి శ్రీనివాస్, యంఇఓ మనీలా, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వీరారెడ్డి, పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య ప్రాణ త్యాగం మరువనిది

మద్దూర్/మేజర్ న్యూస్: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య ప్రాణత్యాగ%శీ% మరువలేనిదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బోయిని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ముదిరాజ్ సంఘం నాయకులు ఇట్టబోయిన కనకచంద్ర%శీ% ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చడానికి తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య అమరుడయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పోలీస్ కిష్టయ్య జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు బోయిని మనోహర్, గొట్టే పరమేశ్వర్, ముదిరాజ్ సంఘం మద్దూర్ గ్రామ అధ్యక్షులు గాజుల నరసింహులు, గాగిలాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు నారదాసు మల్లయ్య, బోయిని నరహరి, యమ బాబు,



శ్రీరాములు బాల సిద్ధులు, ఇట్ట బోయిన బాలమల్లు, మాజీ ఉప సర్పంచ్ నారదాసు నరసయ్య, చింతల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు

# వరస చోరీలతో రైతన్నల ఆందోళన

**- రాత్రి వేళల్లో ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ -వ్యవసాయ బావుల వద్ద ట్రాక్టర్ నిల్వాలంటే ఆందోళన చెందుతున్న రైతులు**

**- రెండు నెలల్లో సుమారు 30 బ్యాటరీల చోరీ -గ్రామాల్లో 160 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పట్టుబడని దొంగల ముఠా**



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ దూల్మిట్ట మండలాల్లోని గ్రామాల్లో వరుసగా జరుగుతున్న ట్రాక్టర్ బ్యాటరీల చోరీలతో రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యాసంగి పొలం పనులు ముమ్మరం అవుతున్న క్రమంలో రైతులు వ్యవసాయ బావుల వద్ద పొలాలు సాగు చేసి ట్రాక్టర్లు బావుల వద్ద నిలిపి రావాలంటే రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల్లో వ్యవసాయ బావుల వద్ద నిలిపిన సుమారు 30 ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. వ్యవసాయ బావుల వద్ద నిలిపిన ట్రాక్టర్లనే టార్గెట్ గా చేసుకొని పగటిపూట గస్తికాస్తు రాత్రి వేళల్లో ట్రాక్టర్లను ధ్వంసం చేసి బ్యాటరీలను దొంగలిస్తున్నారు. దీంతో గ్రామాలలో రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా పోతుందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే గ్రామాలలో వ్యవసాయ పనులు ముమ్మరం అవుతున్న క్రమంలో ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురికావడంతో సుమారు రైతు ఆరు నుంచి పదివేల రూపాయల వరకు నష్టపోతున్నామని మళ్లీ అప్పు చేసి కొనుగోలు చేసి ట్రాక్టర్లు నడుపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పోలీసులు నిఘ పెట్టకపోవడంతో ఇలా వరుస చోరీలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిత్యం ప్రజలకు అవగాహన కల్పించే పోలీసులు కనీసం గ్రామాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ లోపంతో ఏ ఒక్క సీసీ కెమెరా పనిచేయడం లేదని దీనితో దొంగల బీభత్సం ఎక్కువ అవుతుందని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో మద్దూర్ పోలీసుల నిఘ పటిష్టం చేసి దొంగతనాలకు పాల్పడే దొంగల ముఠాపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు రక్షణ కల్పించాలని మండల రైతులు కోరుతున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ యాదవ రెడ్డిని ఘనంగా సన్మానించిన సిద్దిపేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

**- 60 ఏండ్ల వయసులో శబరిమలై వరకు పాదయాత్ర చేయడం గొప్ప విషయం**

**- సంకల్పం తోడైతే ఎంత గొప్ప కార్యమైనా సాధించవచ్చు**

**- జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రంగాచారి**

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు యాదవ రెడ్డి 60 ఏళ్ల వయసులో కూడా సిద్దిపేట నుండి శబరిమల పాదయాత్ర పూర్తి చేయడం గొప్ప విషయమని సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి అన్నారు.సిద్దిపేట నుండి శబరిమల వరకు పాదయాత్రగా వెళ్లిన యాదవ రెడ్డి పాదయాత్ర ముగించుకుని సోమవారం సాయంత్రం సిద్దిపేటకు చేరుకున్నారు. సిద్దిపేటకు వచ్చిన ఆయనకు జర్నలిస్టు నాయకులు ఘన స్వాగతం పలికి సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా రంగాచారి మాట్లాడుతూ సంకల్పం తోడైతే ఎంతటి గొప్ప పనులైనా సాధించవచ్చని యాదవ రెడ్డి నిరూపించారని అభినందించారు.అయ్యప్ప కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. యాదవ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర కొనసాగిన నలభై ఐదు రోజులు అయ్యప్ప తమకు అండగా ఉన్నాడన్నారు.తమ పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఆ శబరిమల అయ్యప్ప స్వామి కృప



ఎప్పటికీ మనందరిపై ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు కే. రాజిరెడ్డి,తోట అశోక్,బబ్బురి రాజు, ఆకుల పాండు,మైసారెడ్డి,సంజీవ రెడ్డి, జర్నలిస్టులు వెంకట్,భాస్కర్,సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు,నరేష్,శ్రీనివాస్, వెంకటరమణ రెడ్డి,చందు,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య( శుభోదయ విద్యానికేతన్ పాఠశాల)ను సందర్శించిన మండల విద్యాధికారి



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలంలో సోమవారం రోజున చేర్యాల మండల విద్యాధికారి(M. E. O) రచ్చ కిష్టయ్య పరక్ష్ రాష్ట్రీయ సర్వేక్షన్ టెస్ట్ ( NAS) నేషనల్ అచీవ్మెంట్ టెస్ట్ లో భాగంగా పాఠశాలను సందర్శించి విద్యార్థి విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.
అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు గ్రేడింగ్ విధానం,వార్షిక పరీక్షలలో చేర్పులు,మార్పుల గురించి సలహాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# స్టేట్ లెవెల్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డ్స్

**కుకునూర్ పల్లి సెయింట్ ఆన్స్ హై స్కూల్ విద్యార్థులకు అందజేత**




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : డాక్టర్ అమృత రావు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ అవార్డు. హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగింది. ఈకార్యక్రమంలో కుకునూరుపల్లి సెయింట్ ఆన్స్ హై స్కూల్ విద్యార్థులకు స్టేట్ లెవెల్ అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ అవార్డు కు ఎంపికయ్యారు. అవార్డు 10వ. తరగతి చదువుతున్న స్నేహ, కార్తీక్,చరణ్, అశ్విక,లు అలాగే సెంటెన్స్ హై స్కూల్ కి అవార్డు ఇవ్వటం జరిగిందని.కరస్పాండెంట్ చంటి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతిని కాపాడదాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే కార్యక్రమంతో జిందాల్ సంస్థ పదివేల మంది విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులు హెడ్మాస్టర్స్ తో కలసి ఈఅవగాహన కార్యక్రమం నిర్వహించారు.గిన్నిస్ బుక్ స్థాయికి చేరటంతో సెయింట్ ఆన్స్ హై స్కూల్ కరస్పాండెంట్ చంటి సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థులకు కరస్పాండ్ కు బుక్ సర్టిఫికేట్ మరియు జ్ఞాపిక ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అమృతరావ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్, జోష్ణ రావు జిందాల్ సంస్థ సీఈవో మున్ని జిందాల్ వర్గల్ ఎంఈఓ సునీత సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఇన్నారెడ్డి తెలంగాణ అన్ని జిల్లాల నుంచి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ రోడ్డు నిర్మాణం చేపడితే కఠిన చర్యలు

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం 1002 సర్వే నెంబర్ లో ఓ ప్రవేట్ వెంచర్ కు అక్రమంగా రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారన్న వార్త ప్రచురించిన నేటి దినపత్రిక సూర్య కథనానికి అధికారులు స్పందించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తాసిల్దార్ బిక్షపతి, సిఐ నయీముద్దీన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. 40 ఫీట్ల రోడ్డును మాత్రమే నిర్మించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కాగా ఈ వ్యవహారంపై గ్రామస్తుల ఆందోళన కార్యక్రమాలతో జిల్లా అధికారులు స్పందించి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలిక ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

## పురపాలిక కమీషనర్ కె రమేష్ కుమార్

దుబ్బాక ఆర్ సి సూర్య మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు దుబ్బాక పురపాలిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పురపాలిక కమిషనర్ కె. రమేష్ కుమార్ తెలిపారు. సోమవారం పురపాలిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పురపాలిక కార్యాలయం నుంచి లాల్ బహదూర్ శాస్త్రి పోస్ట్ ఆఫీస్ గాంధీ విగ్రహాల మీదుగా బస్టాండ్ వరకు పాఠశాల విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ 11 గంటల నుంచి 12 గంటల వరకు చెత్తకుప్పలు ఉన్న ప్రదేశాల్లో చెత్తను తొలగించడం కార్యాలయం ముందు రంగవల్లికల పోటీ మధ్యాహ్నం 12 గంటలకు పురపాలిక కార్యాలయం ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ పంపిణీ తో పాటు వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణ పోటీలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: భగవద్గీత పారాయణం వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని అన్నారు స్వామి యజ్ఞానంద. చిన్మయ మిషన్ సిద్దిపేట ఆధ్వర్యంలో స్వామి యజ్ఞానంద పర్యవేక్షణలో ఆదివారం స్థానిక పట్టణంలోని శ్రీ సుందర సత్సంగ భవనంలో జిల్లాస్థాయి భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. భగవద్గీతలోని 5వ అధ్యాయంపై పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా జగదేవపూర్,తీగుళ్ళ,
చేర్యాల,సిద్దిపేట నుండి దాదాపు 15 పాఠశాలల నుండి రెండు వేల మంది విద్యార్థినీ,విద్యార్థులకు తర్ఫీదునిచ్చారని తెలిపారు మిషన్ సభ్యులు.ప్రతి పాఠశాల నుండి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులను ఎంపిక చేసి మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినవారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలియజేశారు.ఈ సందర్భంగా స్వామి యజ్ఞానంద మాట్లాడుతూ వ్యాయామం,యోగా మనిషికి ఎంత అవసరమో అలాగే మనిషి మానసిక ఎదుగుదలకు, దృఢత్వానికి భగవద్గీత అదే రకంగా దోహదపడుతుందన్నారు. చిన్నప్పటి నుండి భగవద్గీతను పారాయణం చేయడం వల్ల పలు రకాల సమస్యలను ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలు అలవాడతాయని వివరించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.వచ్చిన ప్రతి ఒక్కరికి తీర్థ,ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థుల కుటుంబ సభ్యులు,తల్లిదండ్రులు, బ్రహ్మచారిణి ఉషా చైతన్య,చిన్మయ మిషన్ సిద్దిపేట కమిటీ సభ్యులు కూర హరికిషన్, జూలూరి లక్ష్మీనారాయణ,చందా వేణుగోపాల్,వారాల అంజయ్య, సిరినేని నర్సింలు,సిద్ధేశ్వర్, వాసుదేవ,చిన్మయ యువకేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

**- వర్చువల్ విధానంలో పారా మెడికల్ , నర్సింగ్ స్కూల్ , ట్రాన్స్ జెండర క్లినిక్ ప్రారంభోత్సవం - మెదక్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభ. - పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ మెడికల్ ప్రిన్సిపల్స్ రవీందర్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వం–ర్చువల్ పద్ధతిలో పారామెడికల్, నర్సింగ్ స్కూల్, ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రాన్స్ జెండర్ క్లినిక్ సూపర్డెంట్ శివ దయాల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి, డి సి హెచ్ ఎస్ సూపరిండెంట్ శివ దయాల్ , ప్రొఫెసర్ శాంత కుమారి,, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి శాంత కుమారి, వైస్ ప్రిన్సిపల్ వాణి పద్మజ వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌ల అమలుకు బీసీ డెడికేషన్ కమిటీ ఏర్పాటు :బూసాని వెంకటేశ్వర రావు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్

**బీసీ సంఘాలు కుల సంఘాల అభిప్రాయాల సేకరణ జరిపిన బీసీ డెడికేటెడ్ కమిషన్**



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి, డిసెంబర్ 02:– స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని బిసి డేడికేటెడ్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఇతర కుల సంఘాల నాయకుల ఫిర్యాదులను వినతులను బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికారు. జిల్లాలో బీసీ ల స్థితిగతులను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వివిధ కుల సంఘాల నుండి విజ్ఞప్తులు, వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వివిధ కుల సంఘాల నాయకులు లి24లి వినతులను అందజేశారు. జనాభా ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పూర్తిస్థాయిలో జనాభా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించ నున్నట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రెటరీ బి సైదులు ఐ ఎఫ్ ఎస్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ డిడి, ఆర్ రమేష్ ,జిల్లా బి సి సంక్షేమ అధికారి/ మెదక్ జిల్లా ఇంచార్జి బి సి సంక్షేమ అధికారి జగదీష్, సిద్దిపేట జిల్లా బి సి సంక్షేమ అధికారి షేక్ అహ్మద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి , డీఎస్పీ సత్తియ్యా గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనలో తొలి అమరుడు పోలీస్ కిష్టన్న

**- పోలీస్ కిష్టన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి -ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన పోలీసు కిష్టన్న జయంతి,వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడైన పుట్టకొక్కుల కిష్టన్న వర్ధంతిని మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాలులో ముదిరాజ్ లు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కిష్టన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్నటువంటి ఉద్యమాన్ని చూసి చలించి పోయిన పోలీస్ కిష్టన్న తనంతటతానే కాల్చుకొని తొలి అమరుడు అయ్యాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలనే బలమైన ఆకాంక్షతోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని,ఆయన త్యాగాన్ని చరితార్థం చేయడం, స్మరించుకోవడంలోను పోలీసులుగానీ,ఉద్యోగులు కాని కనీస శ్రద్ధ చూపకపోవడం ఉద్యమ శ్రేణులను కలచివేస్తుందన్నారు. ఉద్యమం ఎక్కడ కూడా సన్నగిల్లకూడదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు పోరాటం చేయాలని ఉద్దేశంతో తన ప్రాణాలను అర్పించి ఉద్యమాన్ని ఉదృతం చేసిన మహనీయుడు పోలీస్ కిష్టన్న అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 1 ని తెలంగాణ అమరుల స్మృతి దినంగా ప్రకటించి పోలీస్ కిష్టన్న వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ట్యాంక్ బండ్ పై,రాష్ట్ర సచివాలయంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# నూతన డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం

**-డ్రైనేజీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి -రూ.90 లక్షలతో ప్రణాళికలు**



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలో తలెత్తిన డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎర్రకుంట తూము వద్ద నుండి ఎస్సీ కాలనీ వరకు డ్రైనేజీ నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సంబంధిత అధికారులు,నాయకుతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.నీటీ పారుదల శాఖ ఈఈ జగన్,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ ప్రవీన్, ఎంపీఓ మంజుల,పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,నాయకులు లింగాల శ్రీనివాస్,రావుల నర్సయ్య,గూడెల్లి శ్రీకాంత్, ఏఎంసి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు గాయాల

బస్సు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.ఏఎస్ఐ సంగన్న, స్థానికులు కథనం మేరకు...నార్సింగి గ్రామానికి చెందిన అఖిల, విజయ అనే ఇద్దరు విద్యార్థులు రోజు సోమవారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు ఇంటి నుండి బయలుదేరారు.గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద బస్సు ఎక్కేందుకు వేచి ఉండగా బొడ్మట్ పల్లి నుండి మెదక్ వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు వీరిని ఢీ కొట్టింది.దీంతో అఖిలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి.విజయకు సైతం తీవ్ర గాయాలయ్యాయి.అక్కడే ఉన్న స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వెంటనే 108లో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ప్రమాదానికి కారణమైన బస్సును ఠాణాకు తరలించారు.బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగిందని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## గడ్డమీది రోహిత్ ను అభినందించిన ప్రిన్సిపల్ సునీత

సిద్దిపేట:మేజర్ న్యూస్: అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో రోహిత్ విధ్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని రోహిత్ ను అభినందించారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునిత.ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట పీజీ విద్యార్థి గడ్డమీది రోహిత్ ను కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత ముఖ్య అతిథిగా విచ్చేసి తెలుగు విభాగాన్ని,గడ్డమీది రోహిత్ ను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోహిత్ ఎం.ఏ.తెలుగు విద్యార్థిగా కొనసాగుతూనే తెలుగులో జేఆర్ఎఫ్,ఎస్ఈటీలతో బాటు ఇటీవలి డిఎస్సీలో ఎస్ జి టి ఉద్యోగం సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లా మానాలలో ఉద్యోగ బాధ్యతలను చేపట్టిన రోహిత్ మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా,తంగళ్ళ పల్లి మండలం,సారంపల్లి గ్రామస్తుడైన రోహిత్ అటు రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఇటు తమ కళాశాల విద్యార్థిగా సిద్దిపేట జిల్లాలోని విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు.



ఈ కార్యక్రమంలో మేడికాయల వెంకటేశం ముదిరాజ్, కీసరి పాపయ్య ముదిరాజ్,చెరుకు పెద్దలు, పెంద్యాల బాలయ్య ముదిరాజ్, కొత్త శంకర్,జంగిటి ఆనందం, కొత్త బాల్ రాజు, ఉప్పరబోయిన శంకర్, ఇట్టబోయిన శ్రీశైలం, కుందేల్ల దశరథం, ఇట్టబోయిన బాబు, చంద్రం, లింగం, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.